


www.netifocusnews.com

# నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

## తెలంగాణ జిల్లాలు

శుక్రవారం 14, నవంబర్ 2025 | పేజీలు:4


# పాలకుర్తి సోమేశ్వర ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా..



**అభివృద్ధి దిశగా చర్యలు.. వేగంగా పనులు షురూ..**

**ఆలయాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యం: పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి**

పాలకుర్తి, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి/ఒరుగంటి సైదులు)-నవంబర్ 13:

మండలంలోని ప్రసిద్ధ ప్రాచీన దేవస్థానం శ్రీ సోమేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధి దిశగా కీలక చర్యలు, భక్తులకు సోమేశ్వర ఆలయాన్ని ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడమే నా ప్రధాన లక్ష్యం అని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తెలిపారు. గురువారం ఆలయాన్ని అధికారులతో కలిసి సందర్శించిన ఎమ్మెల్యే, ఆలయ పరిసరాల్లో మిగతా 2లో..





## పాలమూరులో 23న బీసీల రణభేరి

- రాష్ట్ర చరిత్రలో నిలిచిపోయేలా రణభేరి మోగిస్తాం
- బీసీ పొలిటికల్ జెఏసి చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్

2

## ప్రతిభకు గుర్తింపు సేవకు గౌరవం



- డిజిపి, ఎస్పీ తో ప్రశంసా పత్రాలు అందుకున్న పిఆర్వో రాజా గౌడ్

వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-నవంబర్ 13:

వనపర్తి జిల్లా ఎస్పీ పిఆర్ఓ రాజా గౌడ్ ప్రతిభకు గుర్తింపు.. సేవకు గౌరవం లభించింది. హైదరాబాద్ లోని పేట్ల బురుజు సిటీ పోలీసు ట్రైనింగ్ సెంటర్లో పోలీసు ప్రతిభ సమాచారం అనే అంశంపై మూడు రోజులపాటు జరిగిన జిల్లాల పిఆర్ఓ ల శిక్షణ శిబిరం ఘనంగా ముగిసింది. ఈ శిక్షణా శిబిరంలో రాజా గౌడ్ అద్భుత ప్రతిభ కనబరచడంతో డీజీపీ శివధర్ రెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. అలాగే గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో మిగతా 2లో..



## పాలమూరులో 23న బీసీల రణభేరి

- రాష్ట్ర చరిత్రలో నిలిచిపోయేలా రణభేరి మోగిస్తాం
- బీసీ పొలిటికల్ జెఎసి చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్

వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)-నవంబర్ 13:

బీసీ రిజర్వేషన్ బిల్లును రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూలులో చేర్చాలనే డిమాండుతో బీసీ పొలిటికల్ జేఏసీ ఆధ్వర్యంలో ఈనెల 23న పాలమూరు జిల్లా కేంద్రంలో బీసీల రణభేరి బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ వెల్లడించారు. గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్య, ఉద్యోగ మరియు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఆమోదించిన బిల్లును వచ్చే శీతాకాల సమావేశాల్లోనే పార్లమెంటులో ప్రవేశపెట్టి రాజ్యాంగ రక్షణ కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చట్టసభల్లో బీసీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించి, మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీ మహిళలకు సబ్ కోటా కల్పించాలన్నారు. బీసీ ప్రధానిగా ఉండి బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయకపోవడం బాధాకరమన్నారు. బీజేపీ ఎంపీలు కూడా కేంద్రంపై ఒత్తిడి తీసుకు రావడం లేదని, బీసీల సామాజిక న్యాయం కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం అడ్డుకోవడం రాజ్యాంగ విరుద్ధం అని, ఇది బీసీలను రాజకీయంగా వెనక్కి నెట్టే కుట్ర అని మండిపడ్డారు. నామినేటెడ్ పదవులను జనాభా ప్రాతిపదికన బీసీలకు కేటాయించాలని, పాల మూరు జిల్లాకు పండుగ సాయన్న పేరును పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం, బీసీల హక్కుల కోసం పోరాటం కొనసాగుతుందని, బీసీ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామన్నారు. వేలాది మందితో రాష్ట్ర చరిత్రలో నిలిచిపోయేలా రణభేరి మోగిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఏసి రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, వనపర్తి పట్టణ అధ్యక్షుడు దేవర శివ, కొత్తకోట మండల అధ్యక్షులు అంజన్న యాదవ్, శ్రీరంగా పూర్ మండల అధ్యక్షుడు ధర్మేంద్ర సాగర్, జిల్లా కార్యదర్శి బత్తుల జితేందర్, నాయకులు చెలిమిల్ల రామన్ గౌడ్, ఆస్కని రమేష్, కురుమూర్తి, హరీష్, సందీప్ పాల్గొన్నారు.

## ప్రతిభకు గుర్తింపు.. సేవకు గౌరవం

(మొదటి పేజీ తరువాయి)

ఎస్పీ రావుల గిరిధర్ ఆయనను అభినందిస్తూ సంతోషం వ్యక్తం చేశారు. పి ఆర్ ఓ అంటే ప్రజలతో పోలీసులను కలిపి వంతెనలుగా పని చేయాలని సూచించారు. ప్రతి సంఘటనలో పోలీసు శాఖ యొక్క నిజమైన రూపాన్ని సమాజానికి చేర్చడం పిఆర్వోల బాధ్యత అని చెప్పారు. ప్రస్తుత సోషల్ మీడియా యుగంలో ప్రొఫెషనల్ కమ్యూనికేషన్ ఎంతో కీలకమని ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు.











# పాలకుర్తి సోమేశ్వర దేవస్థానం అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)

జరుగుతున్న అభివృద్ధి పనులను సమీక్షించి, అధికారులు, దేవస్థాన ఈవో తో విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కార్తీక పౌర్ణమి రోజున భక్తులకు ఇచ్చిన మాట ప్రకారం ఆలయాన్ని మరోసారి సందర్శించాను. ఆలయ ప్రాంగణం భక్తుల రద్దీకి తగిన సదుపాయాలతో ఉండేలా ఆధునికీకరణ చర్యలు చేపట్టాలి. సోమేశ్వర ఆలయాన్ని భక్తుల ఆధ్యాత్మిక కేంద్రంగా, పర్యాటక ఆకర్షణగా తీర్చిదిద్దాలి. అధికారులతో ఆలయ ప్రాంగణంలో 5 హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయడానికి స్థల పరిశీలన చేపట్టారు. అదేవిధంగా అఖండ జ్యోతి కొత్త నిర్మాణం, అఖండ జ్యోతికి వెళ్లే మార్గంలో మెట్లు ఏర్పాటు, అలాగే పంచగుళ్ల ఆలయం దగ్గర నుండి గుట్టపైకి ఘాట్ రోడ్ నిర్మాణం, కిచెన్ షెడ్ పెండింగ్ పనులను పూర్తి చేయడం వంటి అంశాలపై సమీక్ష నిర్వహించారు. సోమేశ్వర ఆలయం పాలకుర్తి ప్రజల విశ్వాసానికి ప్రతీక. భక్తులకు ఇబ్బందులు లేకుండా సదుపాయాలు కల్పించడానికి ప్రభుత్వ స్థాయిలో అన్ని ప్రయత్నాలు చేస్తాం. ప్రతి పౌర్ణమి రోజు ఇక్కడ ప్రత్యేకంగా దీపోత్సవాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం అని వెల్లడించారు.. ఆలయ పునరుద్ధరణ పనుల్లో భాగంగా పార్కింగ్ స్థలాలు, భక్తుల విశ్రాంతి కేంద్రాలు, త్రాగునీటి సదుపాయాలు, సౌకర్యవంతమైన మార్గాలు, విద్యుత్ వ్యవస్థలను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని వారు అధికారులను ఆదేశించారు.

# ప్రైవేట్ విద్యా సంస్థల ధర్నా

- ర్యాలీగా వచ్చి కలెక్టరేట్ ఎదుట బైఠాయింపు
- స్కూల్ కరస్పాండెంట్‌పై దాడికి నిరసన
- బాధ్యులను కఠినంగా శిక్షించాలని డిమాండ్

హనుమకొండ, (నేటి ఫోకస్ న్యూస్)-నవంబర్ 13:

హనుమకొండలోని స్మైల్ డిజీ పాఠశాల కరస్పాంటెండెంట్‌పై పీడీఎస్‌యూ విద్యార్థి సంఘం నాయకుల దాడిని నిరసిస్తూ గురువారం ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ట్రస్మా పిలుపు మేరకు సుమారు 3వేల మందితో ర్యాలీగా కలెక్టరేట్ వద్దకు చేరుకొని రోడ్డుపై బైఠాయించారు. దీంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెల కొన్నాయి. ఈ సందర్భంగా ప్రైవేట్ విద్యా సంస్థల యజమానులు మాట్లాడుతూ కరస్పాంటెండెం ట్‌పై దాడి చేసిన విద్యార్థి సంఘం నాయకులు మద్రి మహేష్, గుర్రం అజయ్‌లపై చట్టపరంగా చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలన్నారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్, డీఆర్వో వైవీ గణేష్‌కు వినతి పత్రం అందజేసినట్లు వారు తెలిపారు. కాగా, ఎలాంటి ఘటనలు జరుగకుండా ముందస్తుగా పోలీసులు కలెక్టరేట్ రెండు గేట్లు మూసివేశారు. కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు సాదుల మధుసూదన్, కోశాధికారి రాఘవేందర్‌రెడ్డి, వరంగల్, భూపాలపల్లి, మహబూబాబాద్, జనగామ, ములుగు, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు చల్లా నాగార్జునరెడ్డి, సాంబయ్య, ఏకాంతగౌడ్, కొమురయ్య, హనుమకొండ జిల్లా జనరల్ సెక్రటరీ జ్ఞానేశ్వర్, ట్రెజరర్ ముక్తేశ్వర్, శ్రీ కాంత్‌రెడ్డి, రాంబాబు, రమేశ్, శ్రీనివాస్, వీ సత్యనారాయణరెడ్డి, వేణుమాధవ రావు, ట్రెస్మా చీఫ్ అడ్వైజర్ నారాయణరెడ్డి, కే భూపాల్‌రావు, పరంజ్యోతి, టీ బుచ్చిబాబు, ఎడ్ల శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

### విద్యార్థి సంఘం నాయకుల అరెస్ట్

స్మైల్ డిజీ సూల్ కరెస్పాంటెండెంట్‌పై దాడి చేసి, ఫర్నిచర్‌ను ధ్వంసం చేసిన పీడీఎస్‌యూ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు అజయ్, కార్యదర్శి మహేశ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. వారిని రిమాండ్‌కు తరలించినట్లు హనుమకొండ ఇన్‌స్పెక్టర్ మచ్చ శివకుమార్ తెలిపారు.



# ఏసీబీకి పట్టుబడ్డ ఆదిభట్ల మున్సిపల్ టౌన్‌ప్లానింగ్ ఆఫీసర్

హైదరాబాద్, (నేటి ఫోకస్ న్యూస్)-నవంబర్ 13:

మరో అవినీతి అధికారి ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. రంగారెడ్డి జిల్లా ఆదిభట్ల మున్సిపల్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు ఇవాళ సోదాలు చేశారు. మున్సిపల్ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ వరప్రసాద్, అసిస్టెంట్ వంశీ కలిసి రూ. 75 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు వారిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఇల్లు నిర్మాణానికి పర్మిషన్ నిమిత్తం ఈ డబ్బులు వసూలు చేసినట్లు ఏసీబీ అధికారులు నిర్ధారించారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది

**మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి**

**రాజ్యాంగ సవరణ చేసైనా బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలి:-బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగంగౌడ్**

**బీసీల ధర్మ పోరాట దీక్షకు మద్దతు పలికిన అఖిల పక్ష పార్టీల నాయకులు**





మిర్యాలగూడ నవంబర్13(ఫోకస్ న్యూస్)

బీసీలకు విద్య ఉద్యోగ రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని బీసీ జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ అధ్వర్యంలో బీసీల ధర్మ పోరాట దీక్ష చేశారు. ఈ దీక్షకు అఖిల పక్ష పార్టీల నాయకులు పాల్గొని మద్దతు తెలిపారు. దీక్షను ఉద్దేశించి ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఉందనీ అన్నారు. బీసీ రిజర్వేషన్ బిల్లును అసెంబ్లీలో ఆమోదించి రాష్ట్రపతి ఆమోదానికి పంపించిన కూడా నెలల తరబడి బిల్లు గురించి పట్టించుకోవడం లేదని తెలిపారు. బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదించాలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఢిల్లీలో ధర్నా చేసిన కూడా కేంద్రం ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. బీసీల కోసం కాంగ్రెస్ పార్టీ రిజర్వేషన్ తీసుకొస్తుంటే బిజెపి కావాలని కాలయాపన చేస్తుందని అన్నారు. బీసీలకు బిజెపి వ్యతిరేకత అని ఆరోపించారు. కేంద్రంలో మంత్రులుగా ఉన్న కిషన్ రెడ్డి, బండి సంజయ్ బీసీ రిజర్వేషన్ బిల్లుపై అభిప్రాయం చెప్పాలన్నారు. బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగంగౌడ్ మాట్లాడుతూ వచ్చే పార్లమెంటు సమావేశాల్లో కాంగ్రెస్ పార్టీ ప్రైవేట్ బీసీ బిల్లు పెట్టాలని అన్నారు. బీసీ బిల్లును బీసీ ప్రధాని అయిన నరేంద్ర మోడీ ఆమోదించి బీసీల న్యాయమైన రిజర్వేషన్ల డిమాండ్ ను ఆమోదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు ఎర్రబెల్లి దుర్గయ్య మహేష్ గౌడ్ సందెనబోయిన జయమ్మ బంటు కవిత జానపాటి రవి డాక్టర్ రాజు బీజేపీ పట్టణ అధ్యక్షుడు బంటు గిరి, అంబేద్కర్ యువజన సంఘం కొమ్ము శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎండి షోయబ్ మండల సోములు పొదిలి శ్రీనివాస్ సయ్యద్ ఫరూక్ గాజుల శ్రీనివాస్ చిలుకూరి బాలు పోలగాని వెంకటేష్ వజ్రగిరి అంజయ్య నాయుడు సిపిఐ ధనుంజయ నాయుడు సైదులు అనిల్ సతీష్ దోనేటి అశోక్ బంటు సైదులు పాశం శ్రీను గాలం వెంకన్న యాదవ్ అంతటి రాములు గౌడ్ తాళ్లపల్లి విజయ్ శ్రీనివాస్ యాదవ్ దాసరాజు జయరాజు ఆర్లపూడి శ్రీనివాస్ దుర్గా భవాని కలమ్మ కల్పన లక్ష్మి పాల్గొన్నారు.



# బాల్య వివాహాలు మరియు అక్రమ దత్తత పై అవగాహనా కార్యక్రమం

వేములపల్లి నవంబర్ 13(ఫోకస్ న్యూస్)

దామరచర్ల ప్రాజెక్టు పరిధిలోగల వేములపల్లి మండలం సల్క్ నూర్ హై స్కూల్ నందు బేటి బచావో బేటి పడావో కార్యక్రమము నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పరిమి రజిని మాట్లాడుతూ కిశోర బాలబాలికలకు బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలు బాల్య వివాహం చేస్తే అందుకు శిక్షలు జరిమానాలు గురించి తెలియజేయడం జరిగింది. మరియు పిల్లలకు అక్రమ దత్తత, శిశువిక్రయాలు, భ్రూణహత్యలవల్ల కలిగే శిక్షలు వాటి గురించి పిల్లలకు అవసరమయ్యే హెల్ప్ లైన్ నెంబర్ 1098,100 పిల్లలకు తెలియజేయడం జరిగింది. మరియు గుడ్ టచ్, బ్యాడ్ టచ్, పర్సనల్ హైజిన్ గురించి పోషకాహారం గురించి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెచ్ భీమా నాయక్, టీచర్స్ శేఖర్, జానయ్య సతీష్, మమత, అంగన్వాడీ టీచర్లు సంజాత, జ్యోతి, బాల బాలికలు పాల్గొన్నారు.



# ప్రతిభకు గుర్తింపు.. సేవకు గౌరవం

**-డిజిపి, ఎస్పి తో ప్రశంసా పత్రాలు అందుకున్న పిఆర్వో రాజా గౌడ్**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

వనపర్తి జిల్లా ఎస్పీ పిఆర్ఓ రాజా గౌడ్ ప్రతిభకు గుర్తింపు.. సేవకు గౌరవం లభించింది. హైదరాబాద్ లోని పేట్ల బురుజు సిటీ పోలీసు ట్రైనింగ్ సెంటర్లో పోలీసు ప్రతిభ సమాచారం అనే అంశంపై మూడు రోజులపాటు జరిగిన జిల్లాల పిఆర్ఓ ల శిక్షణ శిబిరం ఘనంగా ముగిసింది. ఈ శిక్షణా శిబిరంలో రాజా గౌడ్ అద్భుత ప్రతిభ కనబరచడంతో డీజీపీ శివధర్ రెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. అలాగే గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ రావుల గిరిధర్ ఆయనను అభినందిస్తూ సంతోషం వ్యక్తం చేశారు. పి ఆర్ ఓ అంటే ప్రజలతో పోలీసులను కలిపి వంతెనలుగా పని చేయాలని సూచించారు. ప్రతి సంఘటనలో పోలీసు శాఖ యొక్క నిజమైన రూపాన్ని సమాజానికి చేర్చడం పిఆర్వోల బాధ్యత అని చెప్పారు. ప్రస్తుత సోషల్ మీడియా యుగంలో ప్రొఫెషనల్ కమ్యూనికేషన్ ఎంతో కీలకమని ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు.

# కవితక్క జనం బాటను జయప్రదం చేద్దాం



**-ఈనెల 23, 24 న వనపర్తిలో కవితక్క పర్యటన.**

**-జాగృతి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్.**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకునేందుకు జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితక్క ఈనెల 23, 24న వనపర్తిలో తలపెట్టిన జనం బాటను జయప్రదం చేద్దామని జాగృతి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్ పిలుపునిచ్చారు. గురువారం వనపర్తిలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలు ఎన్నో సమస్యలతో సతమతమవుతుంటే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలే ప్రధానంగా భావించి కిందిస్థాయి కార్యకర్త నుంచి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మంత్రులు, ప్రతిపక్ష నాయకులు ముఖ్యమంత్రి వరకు ప్రచారంలో పాల్గొంటూ ప్రజాపాలనను గాలికి వదిలేశారని విమర్శించారు. రాష్ట్రంలో నెలకొన్న సమస్యలను స్వయంగా ప్రజలను అడిగి తెలుసుకునేందుకు ఆదిలాబాద్ నుంచి జనం బాట కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారని అందులో భాగంగానే వనపర్తిలో ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టేందుకు కవితక్క రానున్నారని తెలిపారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలోని కొన్ని ప్రాజెక్టుల సందర్శన చేస్తారని చెప్పారు. కార్యక్రమంలో రాష్ట్ర వైద్య విభాగం అధ్యక్షులు వెంకటరమణమూర్తి, సురేందర్, పుల్లూరి శ్రీనివాస్, పూర్ణచందర్, అశోక్, జన్ను సంతోష్ కుమార్, కేశపాల స్వామి, అరవింద్, దాసరి విజయ్, శాగంటి మనోహర్, పవన్ పాల్గొన్నారు.

# బుకబ్జాదారులను గుర్తించి కఠినంగా శిక్షించాలి

**బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అడెల్లి రవీందర్**

ఫోకస్ న్యూస్ : బామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ నవంబర్. 13




సంగారెడ్డి జిల్లా అమీన్పూర్ బుకబ్జారాయుళ్లు తప్పుడు డాక్యూమెంట్లు సృష్టిస్తూ ప్రభుత్వ స్థలాలు ప్రయివేటు స్థలాలు కబ్జాచేస్తున్నవారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని వారి ఆస్తులుప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అడెల్లి రవీందర్ డిమాండ్ చేశారు. బుకబ్జారాయుళ్లను కఠినంగా శిక్షించాలని కోరుతూ అమీన్పూర్ %జ×% , పటాన్చెరు %ఋూ% వినతి పత్రం సమర్పించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాలు బుకబ్జాదారులకు వరంగా మారినాయని తప్పుడు డాక్యూమెంట్లతో ప్రభుత్వ స్థలాలు కబ్జాచేస్తూ కోట్లాది రూపాయలు సంపాదిస్తూన్నారని వారిని గుర్తించి జైల్లాలో పెట్టాలని డిమాండ్ చేశారు. ఇటీవల బుకబ్జాదారులు తహసీల్దార్ పై దాడిచేయడం విలేకరిపై దాడి చేయడం బుకబ్జారాయుల్లా బరితెగింపుకు నిదర్శమనివారిని తక్షణమే జైళ్లకు పంపాలని సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అడెల్లి రవీందర్ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఆగరెడ్డి అమీన్పూర్ పట్టణ అధ్యక్షులు అనీల్ చారి కిరణరెడ్డి కొత్తరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యము కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్

ఫోకస్ న్యూస్ : బామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ నవంబర్ 13

సదాశివపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సంగారెడ్డి బిఆర్ఎస్ ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేసి, చివరి గింజ వరకు కొనుగోలు చేయాలని ఎమ్మెల్యే గారు సూచించారు. ప్రతి రైతు చెమటతో పండించిన ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేయడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు.అకాల వర్షాలతో ఇబ్బంది పడుతున్న రైతులు, ఇంకా ఇబ్బంది పడకుండా కొనుగోలు కేంద్రాల్లో తగినంత గన్ని బ్యాగులు, బరువులు, గోడౌన్ సౌకర్యాలు, తూకం పరికరాలు సిద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు.ధాన్యం కొలత, రవాణా, నిల్వ, చెల్లింపుల ప్రక్రియలో పారదర్శకత తప్పనిసరిగా పాటించాలని, రైతులను ఎక్కడా ఇబ్బంది పెట్టకూడదని ఎమ్మెల్యే గారు స్పష్టం చేశారు. ధాన్యం చెల్లింపులు ఆలస్యం కాకుండా బ్యాంకులతో సమన్వయం చేయాలని సూచించారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ దలారి వ్యవస్థ లేకుండా చేసి, ధాన్యం



ఉత్పత్తులో దేశానికి ఆదర్శనంగా తెలంగాణ నిలిచిందని అన్నారు. ఆలస్యం కాకుండా వెంటనే రైతుల ఖాతాలోజమ చెసిన వ్యక్తి కెసిఆర్ అని గుర్తు చేశారు ...

ఈ కార్యక్రమం లో సొసైటీ చైర్మన్ రత్నాకర్ రెడ్డి, వైస్ చైర్మన్ పాండు నాయక్ ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధీర్ రెడ్డి ,మాజీ రైతు రైతు సమన్వయ సమితి చైర్మన్ అమరేందర్ రెడ్డి, మండల పట్టణ పార్టీ అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు ,చిలమల్లన్న ,మార్కెట్ సెక్రటరీ శ్రీనివాస్ ,అగ్రికల్చర్ ఏవో రమేష్ ,ఏఈఓ శ్రీదేవి ,కౌన్సిలర్లు పిల్లోడి వీరేశం ,సమీ ,

బరాడి శివ తాజా మాజీ ఎంపీటీసీలు సుధాకర్ ,అహ్మద్ ,రవి ,శివకుమార్, అశోక్ ,మాజీ సర్పంచ్లు లక్ష్మారెడ్డి, నవీన్ ,నరేష్ గౌడ్ ,దశరథ్ ,సంగన్న ,మానయ్య ,చంద్రన్న ,సళావుద్దీన్ ,సిద్దన్న ,నల్లోల్ల కుమార్ ,శేఖర్ ,రాములు ,నాయకులు నగేష్ కురుమ ,రాజశేఖర్ రెడ్డి ,శ్రీరాములుగౌడ్ ,గోపాల్ రెడ్డి ,శంభుప్రసాద్ ,శ్రీశైలం ,తొంటరాజు ,అక్షయ్ ,నయూమ్ తదితరులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన మహిళా చికిత్స పొందుతూ మృతి

వేములపల్లి నవంబర్ 13(ఫోకస్ న్యూస్)



రోడ్డు ప్రమాదంలో మహిళా మృతి చెందిన ఘటన వేములపల్లి మండల కేంద్రంలో చోటు చేసుకుంది. వివరోల్లోకి వెళితే మండల కేంద్రానికి చెందిన పెదపంగ జానమ్మ గత ఐదు రోజుల క్రీతం స్థానికంగా ఉన్న కిరాణా షాప్ దగ్గరికి వెళ్ళి వస్తు"కో ఆపరేటీవ్ బ్యాంకు"వద్ద నార్కెట్ పల్లి–అద్దంకి హైవే దాటుతుండగ వేగంగా వచ్చినటువంటి ద్విచక్ర వాహనం బలంగ డీ కొనడంతో తీవ్ర గాయల పాలైన ఆమె ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృత్తి చెందడం జరిగింది.

## ప్రైవేటు పాఠశాలలపై దాడులు చేస్తే ఊరుకోం

తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు నవంబర్ 13




ప్రైవేటు పాఠశాలలపై విద్యార్థి సంఘాల పేరిట అరాచక శక్తులు దాడులకు పాల్పడితే ఊరుకోబోమని ట్రస్మ జిల్లా ప్రధాన సలహాదారు ముత్తినేని జయప్రకాష్ తెలిపారు.

వరంగల్ లోని ఓ ప్రైవేట్ పాఠశాల యాజమాన్యంపై ఆగంతకుల దాడిని నిరసిస్తూ ప్రైవేటు పాఠశాలల యాజమాన్య సంఘం (ట్రస్మా ) ఆధ్వర్యంలో గురువారం డివిజన్ కేంద్రంలో పాఠశాలల బంద్ చేపట్టారు. అనంతరం పట్టణంలోని జాతీయ రహదారిపై నిరసన ర్యాలీ చేపట్టారు.

ఈ సందర్భంగా జయ ప్రకాష్ మాట్లాడుతూ.. విద్యార్థి సంఘాలు, పాఠశాలల యాజమాన్యాలు కలిసి పనిచేస్తే విద్యార్థులకు మంచి విద్య అందించే వీలుంటుందన్నారు. విద్యార్థి సంఘాల పేరిట కొంతమంది యువకులు పాఠశాలలపై దాడి చేస్తూ విద్యార్థులను, ఉపాధ్యాయులను, పాఠశాలల యాజమానులను భయపెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థి సంఘాల పేరుతో వచ్చే వారు సైతం తాము విద్యార్థులమేనని విషయాన్ని గుర్తుంచుకోవాలని, భవిష్యత్ లో ఇలాగే వ్యవహరిస్తే ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలపై దాడులు చేస్తే ట్రస్మా తరపున చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

ఈ కార్యక్రమంలో

ర్యాలీలో పాల్గొన్న నాయకులు

అభ్యాస్ స్కూల్ కరస్పాండెంట్ కే నరేష్ రెడ్డి, వికాస్ స్కూల్ కరస్పాండెంట్ తాళ్లపల్లి రమేష్ గౌడ్, ఆర్యభట్ట పాఠశాల కరస్పాండెంట్ ఎన్ మధుకర్ రెడ్డి, సిద్ధార్ధ స్కూల్ కరెస్పాండెంట్ ముత్తినేని జయప్రకాష్, రత్న స్కూల్ కరస్పాండెంట్ వేముల రమేష్, సెయింట్ సావియో కరస్పాండెంట్ మొగుళ్ల రవీంద్రనాథ్ గౌడ్, నలంద పాఠశాల ప్రతినిధి రవీందర్, లిటిల్ ఫ్లవర్ పాఠశాల డైరెక్టర్ నాగిరెడ్డి, పారమౌంటు స్కూల్ డైరెక్టర్ కృష్ణ, దంతాలపల్లి నరసింహుల పేట పాఠశాలల కరస్పాండెంట్లు మైకేల్, గండి వెంకన్న గౌడ్, రమేష్, తదితరులు పాల్గొన్నారు

# పోడు రైతులను అరిగోస పెడుతున్న సర్కార్

### పోడు పట్టాలు ఇవ్వకుండా రైతుల చేతులకు బేడీలు వేస్తారా ఎమ్మెల్సీ డా. చిన్న మైల్ అంజిరెడ్డి

ఫోకస్ న్యూస్ : వామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ నవంబర్. 13



పోడు రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం అరిగోస పెడుతుందని ఎమ్మెల్సీ డాక్టర్ చిన్నమైల్ అంజిరెడ్డి అన్నారు. ఇవాళ అయన మాట్లాడుతూ.. మంచిర్యాల జిల్లా లక్షిడిపేట ఫారెస్ట్ ఆఫీస్ వద్దకు తమ సమస్యలు పరిష్కారించాలని కోరుతూ వినతి పత్రం అందించేందుకు వచ్చిన రైతులను అక్రమంగా అరెస్ట్ చేయడం దారుణమన్నారు. గత 20 ఏండ్లగా భూమిని నమ్ముకొని సాగు చేసుకొని జీవనం కొనసాగిస్తున్న రైతులపై ఫారెస్ట్ అధికారులు బెదిరింపులు అక్రమ కేసులు బనాయించడం ఏంటి? అని ప్రశ్నించారు. 'ఇప్పటి కాంగ్రెస్, గత బీఆర్ఎస్ ప్రభుత్వాలు పోడు భూములకు పక్కా పట్టాలిస్తామని ... కల్లి బోల్లి మాటలు చెప్పి.. అధికారంలోకి వచ్చాక రైతుల చేతులకి సంకెళ్లు వేయడం ఎంతవరకు సబబు.? ' ఎద్దు ఏడ్చిన ఎవుసం.. రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడిన చరిత్ర ఇప్పటివరకు లేదు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం రైతులను అరిగోస పెట్టి నామ–రూపాలు లేకుండా పోయింది. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అదే మాదిరిగా రైతులను ఇబ్బందులకు గురిచేస్తుంది. దండేపల్లి మండలం దమ్మన్నపేట గ్రామానికి చెందిన 27 మంది పోడు రైతుల మీద వారెంట్ జారీ చేయడం .. ఫారెస్ట్ అధికారులు బెదిరింపులకు పాల్పడడం దారుణం. ఇప్పటికే పోడు రైతుల విషయంలో వారికి న్యాయం చేసేలా బీజేపీ పోరాటం చేస్తుంది.. రైతుల పక్షాన పూర్తి మద్దతు ప్రకటిస్తున్నాం. ఫారెస్ట్ అధికారుల వేధింపులు, పోలీసుల అక్రమ అరెస్ట్ లు ఆపి, వారికి పోడు పట్టాలను అందించాలని డిమాండ్ చేస్తున్న. లేని యెడల బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున్న ఆందోళన చేపడుతాం.' అని ఎమ్మెల్సీ అంజిరెడ్డి అన్నారు.



## చద్దన్నంతో ఆరోగ్యానికి మేలు

### టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి

తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు నవంబర్ 13

చద్దన్నంతో ఆరోగ్యానికి మేలు, ఆరోగ్య ప్రయోజనాలు దాగి ఉన్నాయని టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని ఎస్బిఐ బ్యాంకు సమీపంలో ఏర్పాటు చేసిన మన చద్దన్నం భోజనశాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ....చద్దన్నం ఇప్పుడు అమెరికా రెస్టారెంట్లలోనూ దొరుకుతుందని, కర్డ్ రైస్ అంటూ అమ్మేసే ఈ చద్దన్నంతో ఎన్నో పోషకాలు శరీరానికి అందుతున్నాయన్నారు. పాత రోజుల్లో రాత్రి కాస్త అన్నం మిగిలితే చిన్నతనంలో అమ్మ కాసింత నీరు, పెరుగు, కలిపి, చిన్న ఉల్లిపాయ జోడించి ఉంచేదని,ఉదయం దానినే టిఫిన్ కింద పెట్టేవారన్నారు. వేసవిలో ఇది కడుపులో చల్లగా ఉంటుందన్నారు. ఇప్పటి రోజులో కాస్త మిగిలిన అన్నాన్ని బయట పారేసి,దోసెలు,పూరీలని పరుగులు పెడుతున్నారన్నారు. రాత్రి అన్నం చలవ చలవ చేస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు పెదగాని సోమయ్య, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ నాయకులు గంజి విజయపాల్ రెడ్డి, కందాడి అచ్చిరెడ్డి,మంగళపల్లి రామచంద్రయ్య,జీనుగా సురేందర్ రెడ్డి,ముద్దం మహబూబ్ రెడ్డి,ముద్దసాని సురేష్, కృపాకర్ రాజు, బసన బోయిన మహేష్, పాల శ్రీనివాస్,హెూటల్ నిర్వాహకులు రాజు తదితరులు పాల్గొన్నారు